నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | మంగళవారం 7 మే 2024 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ మోతీలాల్

రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

చెన్నూర్ రూరల్, మే 6 : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ ఆదేశించారు. సోమవారం మండలంలోని కిష్టంపేట, కత్తరశాల, కాచన్‌పల్లి, ఆస్నాద్, నాగాపూర్, సోమన్‌పల్లి గ్రామాల్లోని డీసీఎమ్మెస్, ఐకేపీ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. సెంటర్‌లో నీడ, నీరు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోళ్లు చేపట్టి వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని తెలిపారు. ఆస్నాద్ గ్రామంలో సెంటర్లు ప్రారంభించి వారాలు గడుస్తున్నా ధాన్యం తీసుకోవడం లేదని పలువురు రైతులు తెలిపారు.

గెలిపిస్తే హక్కుల కోసం కొట్లాడుతా

- సింగరేణిని అదానికి కట్టబెట్టే కుట్ర
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- శాంతిఖని గని, బజార్ ఏరియాలో విస్తృత ప్రచారం
- భూగర్భ కార్మికుడు.. ఆగర్భ శ్రీమంతుడి మధ్య పోటీ
- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

శాంతిఖని గనిపై మాట్లాడుతున్న బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

బెల్లంపల్లి, మే 6 : సింగరేణి కార్మికుడిగా, కార్మిక సంఘం నాయకుడిగా అనేక సమస్యలపై అవగాహన ఉన్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆదరించాలని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గని ఆవరణలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్మికులను ఆప్యాయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో కలిసి మాట్లాడారు. ఇప్ప్యూ కార్మిక సంఘం నాయకుడిగా పని చేసినప్పుడే కార్మికుల సమస్యల కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. నాలుగో వేజ్ బోర్డు కోసం 45 రోజులు సమ్మె చేస్తే నాసా కింద తనను అరెస్టు చేశారని గుర్తు చేశారు. జీడీకే-9 ఇంక్లైన్ మ్యాగ్జిన్ ప్రమాదంలో 9 మంది మృతి చెందగా, వారి కుటుంబాలకు న్యాయం జరిగే దాకా కొట్లాడామన్నారు. గ్యాస్ లీకేజీతో 9 మంది, 17 మంది కార్మికులు భూగర్భగనిలోని నీట మునిగినప్పుడు పరిశీలించడానికి వచ్చిన అప్పటి సీఎం చంద్రబాబుకు అడ్డం తిరిగి నిలదీశానని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కార్మికుల హక్కులు సాధించడానికి కృషి చేస్తానని, ఆదాయపు పన్ను రద్దు కోసం పార్లమెంట్, సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడుతానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన ఆసరా పింఛన్ రూ. రెండు వేల కంటే తక్కువగా సింగరేణి రిటైర్డ్ కార్మికులు పొందడం బాధాకరమన్నారు. సింగరేణిలో కొత్త భూగర్భ గనులు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో సింగరేణి వ్యాప్తంగా 15వేల డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించామని, మరి కొంత మందికి కూడా డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని మోదీ సింగరేణిని అదానికి కట్టబెట్టాలని చూస్తున్నాడని, బీజేపీ అగ్రనాయకులతో పాటు సీఎం రేవంత్, వివేక్, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో ఈ విషయమై మంతనాలు సాగుతున్నాయని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన రేవంత్ తెలంగాణ ఉద్యమకారుడు కాదని ఎద్దేవా చేశారు. తెలంగాణ వ్యతిరేకి రేవంత్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకే కుటుంబంలోనే అన్ని పదవులు అనుభవిస్తున్నారని, దళితులలో అర్హులైన వారు లేరా, వారికి అవకాశం ఇవ్వరా అని గడ్డం బ్రదర్స్‌ను ప్రశ్నించారు.

భూగర్భ కార్మికుడు.. ఆగర్భ శ్రీమంతుడి మధ్య పోటీ :

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

ఈ ఎన్నికలు భూగర్భ కార్మికుడు కొప్పుల ఈశ్వర్, ఆగర్భ శ్రీమంతుడు గడ్డం వంశీకృష్ణకు మధ్య జరుగుతున్నాయని, ప్రజలు ఎవరి వైపు ఉంటారో నిర్ణయించుకోవాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. 26 ఏండ్లు కార్మికుడిగా, బొగ్గు బావులతో సంబంధం ఉన్న వ్యక్తిని పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్రం మెడలు వంచి కార్మికుల సమస్యలు పరిష్కరించుకోవచ్చన్నారు. కార్మికుల సమస్యలపై పోరాడిన కొప్పులను రోజుల తరబడి జైళ్లోపెట్టారని, ఆయన భయపడని నాయకుడని గుర్తు చేశారు. కులాలు, మతాలు, రాజకీయాలకతతీంగా కార్మికుడిని పార్లమెంట్‌కు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ మంద మర్రి ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, శాంతిఖని గని పిట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్, నాయకులు బడికెల సంప త్, వెంకటరమణ, రాజనాల రమేశ్, సిద్ధంశెట్టి సాజన్, కొట్టే రమేశ్, ఆవుల రవికిరణ్, లింగా ల కిరణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బజార్ ఏరియాలో విస్తృతంగా ప్రచారం

పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని బజార్ ఏరియాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించా రు. ముందుగా కాంటా చౌరస్తాలో నిత్యజనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంటా ఏరియాలో చిరు, కూరగాయాల వ్యాపారులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంటా చౌరస్తా నుంచి బజార్ ఏరియా వరకూ ప్రతి దుకాణానికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఓ హోటల్‌లో నాయకులతో కలసి టిఫిన్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యు లు సాజిద్, వాజిద్, బీఆర్ఎస్ నాయకులు రేవెల్లి విజయ్, తాళ్లపల్లి మల్లయ్య, జిలకర వాసు, కొమ్మెర లక్ష్మణ్, పోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓ డ్రామా కంపెనీ

బెల్లంపల్లిరూరల్, మే 6 : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఓ డ్రామా కంపెనీ అని మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెం ట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని బూదాకలన్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలను కలిసి తనకు ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. 26 ఏళ్లుగా సింగరేణి కార్మికుడిగా పని చేశానని, పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే సింగరేణి ప్రాంత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అభివృద్ధికి పాటుపడతానన్నారు. తెలంగాణ ఉద్యమమే పునాదిగా పని చేశానని, ఉద్యమంలో అనుభవమున్న వ్యక్తిగా, ఈ ప్రాంతానికి పరిచయమున్న నాయకుడిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనకు పెద్దపల్లి పార్లమెంటు నుంచి పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు. ఇప్పటివరకు పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో ఎంపీలుగా పని చేసిన వారందరూ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారేనన్నారు. తాను సాదాసీదా మనిషినని,ప్రజల మధ్యలో ఉండి, ప్రజల కోసం పని చేశానని తెలిపారు. ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింగం గణేశ్‌గౌడ్, ఎంపీటీసీ పొట్లపల్లి సుభాష్‌రావ్, సీనియర్ నాయకులు కొమ్మెర లక్ష్మణ్, అశోక్, కాంపెల్లి విశాల్ నాయకులు పాల్గొన్నారు.

బూదాకలన్ గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మందమర్రిలో జడ్పీటీసీ సభ్యుడు రవిని పరామర్శిస్తున్న మాజీ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్

కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

- కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్ బాల్క సుమన్

మందమర్రి, మే 6 : పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పార్టీ నాయకులకు సూచించారు. మందమర్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న జడ్పీటీసీ సభ్యుడు వేల్పుల రవి ఇంటికి వెళ్లి సోమవారం పరామర్శించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గంలో బీఆర్ఎస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. ఈ నెల 3న రామగుండంలో, 4న మంచిర్యాలలో నిర్వహించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రోడ్ షోలకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. రోడ్ షోలలో మాజీ సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను ఆకర్షించిందని ఆయన పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా రద్దు చేస్తామనడంపై ప్రజల్లో చర్చ నడుస్తోందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి చైతన్య పర్చాలని కోరారు.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిన తీరును ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేశ్, బడికెల సంపత్ కుమార్, మద్ది శంకర్, రాం వేణు, బర్ల సదానందం, పల్లె నర్సింగ్, దాసరి రాజనర్సు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అందుబాటులో ఉంటా : కొప్పుల ఈశ్వర్

చెన్నూర్, మే 6: పెద్దపల్లి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తానని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఐదు నెలల్లో కాంగ్రెస్ పార్టీ రాక్షస పాలన చూశామని, ప్రజలను మోసం చేసిన గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, తుమ్మ రమేశ్, జగన్నాథుల శ్రీను, జోడు శంకర్, దోమకొండ అనిల్, వేల్పుల సుధాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బెల్లంకొండ కరుణాసాగర్ రావు, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, నెన్నల భీమయ్య, ఆరీఫ్, పాల్గొన్నారు.

మీ ఇంటి మనిషి లెక్క మీతోనే ఉంటా

- పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుకనవుతా
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్
- పారుపల్లిలో మాజీ విప్ బాల్క సుమన్‌తో కలిసి ప్రచారం

చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

కోటపల్లి, మే 6 : 'నేను మీ ఇంటి మనిషి లెక్క.. మీ కండ్లముందే ఉంట. నాకు కాంగ్రెసోళ్ల లెక్క పెద్ద పెద్ద కంపెనీలు లేవు. వ్యాపారాలు లేవు. నన్ను ఎంపీగా దీవిస్తే మీ మధ్యనే ఉంట. పార్లమెంట్‌లో మీ సమస్యలపై ప్రశ్నించే గొంతుకనవుతా' అని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కోటపల్లి మండలంలోని పారుపల్లి గ్రామంలో సోమవారం రాత్రి మాజీ విప్ బాల్క సుమన్‌తో కలసి ప్రచారం నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పేద ప్రజల కష్టం ఎంటో తెలుసునని, ఏసీలు, మిద్దెల్లో పెరిగిన ధనిక బిడ్డలకు.. ఇక్కడి సమస్యలపై కనీస అవగాహన కూడా లేదన్నారు. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాన్ని నమ్మి ప్రజలు అధికారం ఇస్తే.. మళ్లీ సమైక్య పాలన తీసుకువస్తున్నారని విమర్శించారు. అనంతరం మాజీ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ ప్రజలు అధికారం అప్పగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కరెంట్ కోతలు, సాగు, తాగునీటి కొరత సృష్టిస్తుందన్నారు. కాకకుటుంబం ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని, మరోసారి ఇక్కడి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి వారి ఆస్తులను రెట్టింపు చేసుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజల ఆశీస్సులు అవసరమని, ఎంపీగా ఈశ్వర్‌ను గెలిపిస్తే మన ప్రాంతానికి రావాల్సిన నిధులను కొట్లాడి పట్టుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావ్, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎరినాగుల ఓదెలు, యూత్ అధ్యక్షులు మారిశెట్టి విద్యాసాగర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి సాదిక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 6: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలు కలిగిన పాఠశాలల్లో పనులను నాలుగు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో విద్యాశాఖ, ఎన్నికల నోడల్, పంచాయతీ, గిరిజన సంక్షేమ శాఖల, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో విద్యుదీకరణ, ఫ్యాన్లు, తాగునీరు, మూత్రశాలలు, ర్యాంపుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, పాఠశాలల్లో విద్యుత్ నియంత్రిక బోర్డులు అమర్చాలని, పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థలు జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనా నైపుణ్యం కీలకం

ఆసిఫాబాద్ టౌన్, మే 6 : విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం ద్వారా వారిలో మౌఖిక భాష వికాస అభివృద్ధితో పాటు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించవచ్చని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి రూమ్ టూ రీడింగ్ ప్రచార పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో అభ్యసన కొనసాగింపునకు రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్, జిల్లా విద్యాశాఖ వారి సహకారంతో రూపొందించడం జరిగిందని అన్నారు. 040-4520-9722కు డయల్ చేయడం ద్వారా విద్యార్థులకు ఆకర్షణీయమైన, అభిరుచి కలిగించే తెలుగు కథలు లభ్యమవుతాయని తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో అమలవుతున్న ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రూమ్ టూ రీడ్ డిస్ట్రిక్ట్ లీడ్ కోఆర్డినేటర్ జన్నిఫర్, సిబ్బంది పాల్గొన్నారు.

సింబల్ లోడింగ్ యూనిట్ల స్టోరేజ్ గది పరిశీలన

సింబల్ లోడింగ్ యూనిట్ల స్టోరేజ్ గది వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అనన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని స్టోరేజీ గదిలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సహాయ ఎన్నికల అధికారులు దీపక్ తివారీ, దాసరి వేణుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్‌కు ఉపయోగించిన సింబల్ లోడింగ్ యూనిట్లను స్టోరేజీ గదిలో భద్రపరిచి గదికి సీలు వేశామని తెలిపారు. స్టోరేజీ వద్ద భద్రత పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సీసీ కెమెరాలను నిత్యం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల సూపరింటెండెంట్ మధుకర్, నాయబ్ తహసీల్దార్ జితేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

పడిగాపులు కాస్తున్నా పట్టించుకోరా..?

- వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టండి
- రేవంత్ డబ్బుల సంచులు మోసుడుకే సరిపోతుంది
- కేసీఆర్ పాలనలో రైతులు రంది లేకుంట వ్యవసాయం చేసిన్రు
- బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్
- కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సారంగపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడుతున్న బాల్క సుమన్

మందమర్రి రూరల్, మే 6 : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాథుడే కరువయ్యాడని, రైతులు పడిగాపులు కాస్తున్నా సర్కారు పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. సోమవారం మందమర్రి మండలం సారంగపల్లి గ్రామపంచాయతీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సందర్శించారు. రైతులతో మాట్లాడి ఇబ్బందులు తెలుసుకున్నారు. వారం.. పది రోజులుగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టడం లేదని వారు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తే 15,16 రోజుల్లోనే కొనుగోళ్లు చేపట్టి.. వాటిని సరఫరా చేశామని, వెనువెంటే రైతుల ఖాతాల్లో డబ్బులు కూడా వేయించామని బాల్క సుమన్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అధ్వానంగా ఉందని, చెరువులు, బోర్లు, కాలువలు ఎండిపోయి దిగుబడి పడిపోయిందని, 1,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని, కనీసం ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతులపై శ్రద్ధ పెట్టకుండా కేంద్రానికి డబ్బుల సంచులు మోసుడు, రాహుల్ గాంధీ బూట్లు నాకుడుకే సమయాన్ని కేటాయిస్తున్నాడని, రైతులకు చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో పుష్కలంగా నీళ్లు, కరంటు అందించారని, రైతులు రంది లేకుంట ఎవుసం చేసుకున్నారని గుర్తు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని బాల్క సుమన్ రైతులను కోరారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు అష్టకష్టాలు పడుతున్నారని, ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. క్వింటాలుకు ఐదు కిలోల తరుగు పేరిట దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల పక్షాన పోరాటం చేయడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని, రైతులు బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. రైతుల సమక్షంలోనే కలెక్టర్‌కు ఫోన్ చేసి వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వర్షం పడితే మునుగుడే

కేసీఆర్ పాలనలో రైతులందరం రంది లేకుంట వ్యవసాయం చేసినం. ఎప్పటికప్పుడు ధాన్యం కొన్నరు. ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేసిన్రు. కానీ.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కారు రైతులను అరిగోస పెడుతున్నది. వడ్లు కొనకుండా తిప్పల పెడుతున్నరు. చిర్రకుంటలో ఇప్పటి దాకా 5,6 లారీలు మాత్రమే వచ్చాయి. ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. ఒకవేళ వర్షం పడితే మునుగుడే..

- బొలిశెట్టి సత్తయ్య, చిర్రకుంట

ఆయిల్ పామ్ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

మాట్లాడుతున్న అధికారి వెంకటేశం

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 6 : వేసవిలో ఆయిల్ పామ్ రైతులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశం అన్నారు. సోమవారంకుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఉద్యానవన శాఖ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 900 నుంచి 1000 ఎకరాలు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని, ఎండలు ఎక్కువ కావడంతో భూగర్భజలాలు అడుగంటుతున్నందున ఈ సమయంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే ఉద్యానవన శాఖ అధికారులను కలవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చిరుతపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలి

జైపూర్, మే 06: మండలంలోని గంగిపెల్లి, నర్సింగాపూర్, మద్దులపల్లి గ్రామ అటవీ ప్రాంతాల్లో చిరుతపులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలని గంగిపెల్లి ఫారెస్టు బీట్ ఆఫీసర్ సతీష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు మూడు రోజులుగా అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తున్నదని, పాదముద్రలు గుర్తించామని పేర్కొన్నారు. పులికి సంబంధించిన ఆనవాళ్లేమైనా కనబడితే అటవీ అధికారులకు సమాచారం అందించాలని, అటవీ ప్రాంతం సమీపంలో ని గ్రామాల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- మోసం చేసిన ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలి
- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు
- పెద్దంపేటలో ఇంటింటా ప్రచారం

హాజీపూర్, మే 6 : హామీల అమలులో కాం గ్రెస్ పూర్తిగా విఫలమైందని, మో సం చేసిన ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలని మాజీ ఎమ్మె ల్యే దివాకర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పెద్దంపేట గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిళి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మంద పెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ జాడి వెంకటేశ్, నాయకులు సోగాల కిష్టయ్య, సామల బుచ్చయ్య, సోగాల పెద్దయ్య, ముక్కె ర తిరుపతి, రాజగౌడ్, మొగిళి సత్యం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దంపేట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్ ర